మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక
రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :305 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 05-04-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066



# చర్యలకు రంగం సిద్ధం

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ భూములు ఎవ్వరూ కొనొద్దంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సర్కార్ సీరియస్ అయ్యింది. బీఆర్ఎస్అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద కొనుగోలు చేసిన భూములను తిరిగి తీసుకుంటామని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ సర్కార్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు గత బీఆర్ఎస్ సర్కార్?లో అమ్మిన ప్రభుత్వ భూముల వివరాలను ఆరా తీస్తోంది. ఎన్ని ఎకరాలను అమ్మారు?, ఎంత నగదు సేకరించారనే లెక్కలు తీస్తోంది. ఆ భూముల్లో నరికిన చెట్లు, నిబంధనల ఉల్లంఘన వంటి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం వద్ద భూములు కొనుగోలు చేసిన వారికి నోటీసులు సైతం ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూములకు టైటిల్ ఇచ్చే విషయంపైనా పునరాలోచనలో పడినట్లు సమాచారం. అలాగే ఆ భూముల్లో ఎకో పార్క్, వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసే యోచనలో రేవంత్ రెడ్డి సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. వన్యప్రాణులున్న భూముల్లో నిర్మాణాలు చేపట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పర్యావరణవేత్తలు, విద్యార్థులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఫోర్త్ సిటీకి తరలించాలని ప్రభుత్వం భావిస్తోంది. అనంతరం ఆ ప్రదేశంలో వన్యప్రాణి సంరక్షణ కేంద్రం, ఎకో పార్క్ నిర్మాణం దిశగా ప్రభుత్వవర్గాలు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

## రేషన్ కార్డుదారులకు శుభవార్త చెప్పిన ప్రభుత్వం..

హైదరాబాద్, ఏప్రిల్ 04: రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం ప్రక్రియ గడువును మళ్లీ పొడిగించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు దీనిని పొడిగించినట్లు ప్రకటించింది. అసలు అయితే మార్చి 31వ తేదీ వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే.జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం.. అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పొడిగింపు వల్ల ఇప్పటి వరకు %వ-ఖ్జ% పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30 వరకు ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చునని సూచించింది. అధికారులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది. ఎందుకంటే మరోసారి గడువు పొడిగించే అవకాశం ఉండక పోవచ్చని వివరిస్తున్నారు. %వ-ఖ్జ% పూర్తి చేయని వారి రేషన్ కార్డులు రద్దు కావచ్చునని స్పష్టం చేస్తుంది. దీని వల్ల ఉచిత రేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రచారం నిర్వహిస్తోంది. %వ-ఖ్జ% ప్రక్రియను సులభంగా పూర్తి చేయడానికి రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించవచ్చునని కేంద్రం స్పష్టమైన వివరణ ఇచ్చింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు గడువు సైతం విధించింది. ఈ గడువు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వ సిబ్బంది విచారణ చేపట్టి.. అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు ఒక్క రేషన్ కార్డు సైతం మంజూరు చేయలేదంటూ ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం విధితమే.




## వక్ఫ్ బిల్లును సుప్రీంకోర్టులో సవాలు చేస్తాం: ఒవైసీ

న్యూఢిల్లీ: పార్లమెంటులో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు ను సుప్రీంకోర్టులో సవాలు చేయనున్నట్టు ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ముస్లింల మతపరమైన సంస్థలు, ఆస్తులను నియంత్రించడం అంటే ముస్లింల హక్కులను ఉల్లంఘించడమేనని ఓ ఛానల్‌కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఆయన తెలిపారు. వక్ఫ్ బిల్లుపై కోర్టులకు వెళ్తామని, చట్టపరమైన పోరాటం సాగిస్తామని చెప్పారు. వక్ఫ్‌బోర్డులోని కీలకాంశాలను ఆయన ప్రస్తావిస్తూ, వక్ఫ్ బోర్డు అనేది ఇస్లామిక్ మత ప్రయోజనాలకు ఉద్దేశించిన ఆస్తులను నిర్వహించే మతపరమైన సంస్థ అని, ప్రభుత్వ సంస్థ కాదని అన్నారు. హిందు, సిక్కు, జైన మతాలకు చెందిన బోర్డుల్లో ఇతర మతవిశ్వాసాలు ఉన్న వారిని అనుమతించరని, అలాగే వక్ఫ్ బోర్డు ముస్లిం కమ్యూనిటీ కంట్రోల్ లోనే ఉండాలని అన్నారు. వక్ఫ్ బోర్డ్ "యూజర్ కాజ్"ను తొలగించే అవకాశాలున్నాయని కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇందువల్ల వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకున్న వారు వాటిని వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకుంటారని అన్నారు. ఇందులో మార్పులు చోటుచేసుకుంటే వక్ఫ్ భూములను ఆక్రమించుకున్న వారు యాజమాన్య హక్కులు పొందుతారన్నారు. ఇది రాజ్యాంగంలోని 15,21 నిబంధనలను ఉల్లఘించడమే అవుతుందని చెప్పారు. సమానత్వం,

2లో



## గ్రూప్ 1 అభ్యర్థులకు దెబ్బమీద దెబ్బ.



హైదరాబాద్, ఏప్రిల్ 4: తెలంగాణ గ్రూప్ 1 అభ్యర్థులకు దెబ్బమీద దెబ్బ పడుతుంది. సర్కార్ జారీ చేసిన జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తాజాగా కొట్టివేసింది. జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ కొందరు గ్రూప్ 1 అభ్యర్థులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం జీవో 29ని జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనిని రద్దు చేయాలని కోరుతూ పలువురు గ్రూప్1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్ కొట్టివేయంతో టీజీపీఎస్సీ గ్రూప్ 1 నియామకాలకు అడ్డంకి తొలగినట్లైంది. ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయగా.. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల వెరిపికేషన్‌కు అభ్యర్థులను పిలవనున్నారు.నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 దరఖాస్తు సవరణకు ఛాన్స్

ఇంటిగ్రేటెడ్ బీఈడీ ప్రోగ్రామ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు నిర్వహించే నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 (%చీజఱు%) దరఖాస్తుల సవరణకు అవకాశం కల్పించగా.. ఏప్రిల్ 3వ తేదీతో దరఖాస్తుల్లో తప్పులను సరి చేసుకోవడానికి గడువు ముగిసింది. 13 భాషల్లో ఆన్‌లైన్ విధానంలో 4 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (%×ఱజూ%)లో ఐఐటీ, ఎన్ఐటీ, ఆర్ఐఈలు, ప్రభుత్వ కళాశాలలతో సహా మొదలైన వాటిలో ప్రవేశం కోసం ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ పరీక్ష ద్వారా దేశవ్యాప్తంగా 64 జాతీయ స్థాయి విద్యా సంస్థల్లో 6,100 సీట్లలో ఐటీఈపీ ప్రోగ్రామ్‌లో అడ్మిషన్లు కల్పిస్తారు. ఈ ర్యాంకు ఆధారంగా కౌన్సెలింగ్ [illegible] కోర్సు సీట్లను భర్తీ చేస్తారు. రాత పరీక్ష ఏప్రిల్ 29న నిర్వహిస్తారు.

2లో

## నేపాల్‌లో భూకంపం..ఉత్తర భారత్‌లోనూ ప్రకంపనలు

ఖాట్మండు: నేపాల్ లో శుక్రవారం సాయంత్ర స్వల్ప భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 5.0 తీవ్రత నమోదైంది. 20 కిలోమీటర్ల లోతులో సాయంత్ర 7.52 గంటలకు భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రకటించింది. ఈ ఘటనలో ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరిగినట్టు సమాచారం లేదని తెలిపింది. కాగా, ఉత్తర భారత్‌ను ఈ ప్రకంపనలు తాకాయని, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లలో పలు చోట్ల భూప్రంపకనలు చోటుచేసుకున్నాయని ప్రకటించింది. మార్చి 23న పెనుభూకంపం మయన్మార్‌ను కుదిపేసిన క్రమంలో నేపాల్‌లో తాజా భూకంపం సంభవించింది. మయన్మార్‌లో 7.7 తీవ్రతో సంభవించిన భారీ విలయంలో 3,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 4,500 మంది గాయపడ్డారు. 341 మంది జాడ గల్లంతైంది. పెద్దఎత్తున ఆస్తినష్టం సంభవించింది.

## ఆ ప్రాంతాల వారికి బిగ్ అలర్ట్

హైదరాబాద్, ఏప్రిల్ 04: తెలంగాణలో అకాల వర్షంతో పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. శుక్రవారం.. అంటే ఈ రోజు ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వానలు కురుస్తున్నాయి. రానున్న 2 గంటల్లో తూర్పు, దక్షిణ తెలంగాణల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇక హైదరాబాద్ మహా నగరంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఏప్రిల్ 03వ తేదీన తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. హైదరాబాద్‌లో మధ్యాహ్నం నుంచి కురిసిన వర్షంతో మహానగరంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి.



2లో

## వక్ఫ్ బిల్లును సుప్రీంకోర్టులో సవాలు చేస్తాం: ఒవైసీ

హక్కుల పరిరక్షణకు ఈ నిబంధనలు గ్యారెంటీ ఇస్తున్నాయని చెప్పారు. వక్ఫ్ ఆస్తులు ఎంతమాత్రం ప్రభుత్వ ఆస్తులు కావని, అవి పూర్తిగా ముస్లిం కమ్యూనిటీకి చెందిన ఆస్తులని అన్నారు. కొత్త సవరణల వల్ల వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకుని తమ అధికారుల పరం చేస్తుందని అన్నారు. ఇది ముస్లింల హక్కులను కాలరాయడమేనని చెప్పారు. ముస్లింలకు వ్యతిరేకంగా ప్రభుత్వ చర్యలు కొనసాగుతున్నాయని, ఆస్తులను బుల్డోజర్లతో కూల్చేస్తున్నారని ఒవైసీ ఆక్షేపణ తెలిపారు. ఇండియాలోని ముస్లింలు ప్రభుత్వ చర్యలతో ఇబ్బందుల పాలవుతూ, సామాజిక వివక్షకు గురవుతున్నారని ఆరోపించారు. ఇండియాలోని ఇతర మత సంస్థలు ఏవిధమైన హక్కులు కలిగి ఉన్నారో అలాంటి హక్కులే ముస్లింలకు ఉండాలని, వక్ఫ్ సవరణ బిల్లుపై చట్టపరమైన పోరాటాలు జరుపుతామని ఒవైసీ స్పష్టం చేశారు.

# ఆ ప్రాంతాల వారికి బిగ్ అల్టర్

నగరంలో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. దీంతో నగర జీవులు ఆఫీస్ ముగించికొని ఇంటికి వెళ్లే క్రమంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మరోవైపు నగరంలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మరోవైపు వేసవి కాలం రావడంతో.. ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిపోయాయి. వాతావరణంలో తేమ శాతం కనిష్టానికి తగ్గిపోయిందని వాతావరణ శాఖ వారు వివరించారు. దీంతో ఓ వైపు ఎండలు, మరోవైపు ఉక్క పోతతో నగర జీవి ఓ విధమైన అసౌకర్యానికి గురయ్యాడు. అలాంటి వేళ.. ఒక్క సారిగా వాతావరణం మారడం.. దీనికి తోడు భారీగా వర్షం పడడంతో నగర ప్రజలు ఒకింత సాంత్వన చేకూరింది. అయితే ఈ వర్షాలు కురవడం..ఆగిన ఆనంతరం మళ్లీ సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తాడనే ఓ విధమైన ఆందోళన నగర జీవుల మదిలో మెదులుతోంది. ఇక వర్షాలు కురిస్తే.. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు సీఎం సూచించారు. ఆ క్రమంలో ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలని వారిని ఆదేశించారు.

# గ్రూప్ 1 అభ్యర్థులకు దెబ్బమీద దెబ్బ.

ఏపీఆర్‌డీసీ దరఖాస్తు గడువు పెంపు.. ఎప్పటివరకంటే? ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(ఏపీఆర్‌డీసీ సెట్–2025) దరఖాస్తు గడువును ఏపీఆర్ఈఐ పొడిగిస్తూ ప్రకటన జారీ చేసింది. 2025–2026 విద్యా సంత్సరానికి ప్రభుత్వ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికి 2025 మార్చి 31తో ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు పూర్తవగా.. ఏప్రిల్ 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించింది. ఏప్రిల్ 25న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.

# నిరుపేదలకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

### 29 వ డివిజన్ లో మేయర్ తో కలిసి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన శాసనన సభ్యులు

హనుమకొండ, ఏప్రిల్ 4, నమస్తే హైదరాబాద్ నిరుపేదలకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి అన్నారు. నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ రామన్న పేటలో అర్హులైన లబ్ధిదారులకు సన్న బియ్యం పథకాని అందజేసి లాంఛనం గా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలందరు తినే విధంగా సన్న బియ్యం పథకాన్ని ఉగాది రోజున హుజూర్ నగర్ లో ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి సన్నబియ్యం పంపిణిని లాంచనంగా ప్రారంభించారని నియోజక వర్గం లోని రామన్న పేటలో ప్రారంభించడం సంతోషం గా ఉందని దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని
తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం పేదల సంక్షేమం కోసమే ఆలోచిస్తుందని అందుకే వారి ఆకలి తీర్చేందుకు వినూత్నం పథకానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి పేద ప్రజల పక్షపాతి అని చరిత్రలో మొదటి సారిగా అర్హులైన పేద లకు ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యాన్ని అందజేస్తున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ, ఎక్స్ కార్పొరేటర్ బుద్ధ జగన్, పూర్ ఖాన్, ఏం డి రఫీక్, బొమ్మ సురేష్, ఎం బి హలీం, గుర్రం మహేష్, ముప్పు సతీష్, కేశవరాజు నటేష్ కొలిపాక పద్మ, మిట్టపల్లి స్వరూప, కటకం విజయ, కోర్రె ఆశా రాణి, శ్రీనివాస్, అల్వాల స్వరూప, ఓరుగంటి శ్రీకాంత్, సౌరం బాలకృష్ణ నలగంటి వినయ్, బుర్ర శ్రవణ్ కుమార్, సందరగిరి రమేష్, మాడిశెట్టి మూర్తి పాకాల లక్ష్మణ్, జలంధర్, డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్ డీలర్ సంజీవయ్య బూత్ కన్వీనర్లు కాంగ్రెస్ ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.



# అటవీ,ఖనిజ సంపదలను అంబానీ,ఆదానీ లకు దోచిపెట్టడమే ఆపరేషన్ కగార్ లక్ష్యం

### ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి.

### నక్సల్స్ ఏరివేత పేరుతో అమాయక గిరిజనులను చంపడాన్ని తీవ్రంగా ఖండించండి.

### కొత్తపల్లి శివ కుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 04: అటవీ, ఖనిజ సంపదలను అంబానీ,ఆదాని,బహుళ జాతి కంపెనీలకు దోచిపెట్టడమే ఆపరేషన్ కగార్ లక్ష్యమని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయటం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ అటవీ, ఖనిజ సంపదలను అంబానీ, ఆదానీ లకు దోచిపెట్టడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిర్వహిస్తుంది అని ఆరోపించారు. 2026 మార్చి వరకు భారతదేశాన్ని నక్సల్స్ రహిత దేశంగా నిర్మిస్తామని హెూం మంత్రి అమిత్ షా ప్రకటించడా న్ని తీవ్రంగా ఖండించారు. ఏ మనిషిని కూడా చంపే అధికారం ప్రభుత్వాలకు లేదన్నారు. కానీ అమిత్ షా బరితెగించి నక్సలైట్లను చంపేస్తామని బాహాటంగా ప్రకటించడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. నక్సల్స్ సాకుతో అడవి బిడ్డలపై సామూహిక దమనకాండలు, అత్యాచారాలు నిర్వహిస్తున్నారని, డజన్ల కొద్ది అడవి బిడ్డలను పట్టుకొచ్చి పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు పాలనకు పరాకాష్ట అని అన్నారు. మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే తన విధానాలను మానుకొని, మావోయిస్టులతో ఎలాంటి షరతులు లేకుండా శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అడవి బిడ్డలపై కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, అడవుల నుండి మిలటరీ బలగాలను, క్యాంపులను వెంటనే ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వం భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు అందరూ ఆపరేషన్ కగారకు వ్యతిరేకంగా గొంతు విప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య, పార్టీ సూర్యపేట డివిజన్ కమిటీ సభ్యులు ఎస్కే సయ్యద్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, సహాయ కార్యదర్శి ఒంటికొమ్ము సంతోషిమాత, కోశాధికారి మోటకట్ల జయమ్మ,నాయకులు వల్దాస్ జానయ్య, శ్వేత, చిట్టి, శ్రీరామ్, యేసు, అనసూర్య, గుండగాని రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన పేరుతో దగా పాలన చేస్తున్న ప్రభుత్వం

### కండ్లకు గంతలు కట్టుకొని ఎండిన పంట పొలాల్లో బిఆర్ఎస్ నాయకుల నిరసన

### తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 04: కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు తో పొలాలన్ని ఎండి పోయి రైతులు అప్పుల పాలయ్యారని గుడితండా గ్రామ పంచాయతీ పరిధిలో ని ఎండిన పొలాల్లో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియ చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి కావడం కోసం రైతులకు. మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా ఈ 16నెలల పాలనలో నెర వేర్చ లేదని అన్నారు. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం దగాపాలన చేస్తుందని ఇందిరమ్మ పాలన అంటే రైతుల పంట పొలాలు ఎండబెట్టాడమ అని ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్. మండల నాయకులు దొంగరి శ్రీనివాస్. మట్టిపల్లి వెంకట్ స్థానిక సర్పంచ్ భారతి పుణ్యానాయక్ గ్రామాశాఖ అధ్యక్షులు గుగులోతు రవి నాయక్ మరియు మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# దివికేగిన వెంపటి ధృవతార దాయం విక్రమ్ రెడ్డి

### అస్తమించిన వెంపటి సూర్యుడు..

### విక్రమా నువ్వెక్కడ అంటూ తల్లడిల్లుతున్న వెంపటి ప్రజలు

### వెంపటి మూగబోయింది... గూడెం గొల్లుమంది



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 04: తుంగతుర్తి మండల రాజకీయ దిగ్గజం దాయం విక్రమ్ రెడ్డి మృతి చెందడం వెంపటి ప్రజల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. తుంగతుర్తి మండలం తో పాటు నియోజకవర్గంలో రాజకీయంలో తనదైన ముద్రను వేసిన విక్రం రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం అనారోగ్యంతో కన్నుమూశారు. వెంపటి గ్రామంలో మొదటి తరం రాజకీయ నేతలతో కలిసి ఎర్రజెండా పార్టీలో చైతన్య పూరిత రాజకీయాలను సాగించిన విక్రమ్ రెడ్డి రాజకీయల్లో తన దైన ముద్రవేశారు. 40 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదోడుకులను ఆటుపోట్లను ఎదుర్కొన్నాడు. ఏకధాటిగా ఎనిమిది సంవత్సరాలు సర్పంచ్ గా కొనసాగడమే కాకుండా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి స్వీకరించి ఆ పదవికి వన్నెతెచ్చారు. వెంపటి గ్రామంలోని కొత్త ఎస్సీ కాలనీ ఏర్పాటులో ఈయన పాత్ర అమోఘం. అప్పటి శాసనసభ్యులు మోత్కుపల్లి నర్సింలతో కొట్లాడి మరి కొత్త ఎస్సీ కాలనీ రూపాంతరం చెందడానికి దళితులు ఆత్మగౌరంతో తలెత్తుకొని తిరగడానికి ఎంతో కృషి చేశారు. కాలనీ ఏర్పాటు చేయడమే కాకుండా ఎక్కడ లేని విధంగా ప్రతి వీధి వీధి సిసి రోడ్లు దళితుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఒక వెంపటి గ్రామమే కాకుండా చుట్టుపక్కల ఉన్న తండాల అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేశారు. రజాకారులను ఎదిరించి పోరాడిన కుటుంబం నుండి భీమిరెడ్డి వారసత్వం పొందిన వ్యక్తిగా ఎంతోమంది గుండెల్లో నిలిచారు. సిపిఐ పార్టీ నుండి టిడిపి, బిఆర్ఎస్ ఏ పార్టీలో ఉన్న తనదైన ముద్ర వేస్తూ నిరంతరం శ్రామికుడిలా పనిచేశారు. వెంపటి గ్రామంలో నవీన యువజన సంఘం ఏర్పాటు చేసి కబడ్డీ క్రీడలకు వన్నె తెచ్చారు. అదేవిధంగా ఎంతో మంది పేద గ్రామీణ క్రీడాకారులు ఎదగడానికి విక్రమ్ రెడ్డి ఏర్పాటు చేసిన యువజన సంఘం దోహద పడింది. అదేవిధంగా మండలంలోని మొట్టమొదటిసారిగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు అనేక పుస్తకాలను అందుబాటులో ఉంచిన మహనీయుడు. అలాంటి వ్యక్తి నేడు అస్తమించడంతో వెంపటి గ్రామం గొల్లుమంది, గడపగడప మూగబోయింది, విక్రమా నువ్వు ఎక్కడ అని తల్లడిల్లింది.

# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దాయం విక్రమ్ రెడ్డి కన్నుమూత

## నివాళులర్పించిన ఎమ్మెల్యే మందుల సామెల్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 04: సీనియర్ రాజకీయ నాయకుడు దాయం విక్రమ్ రెడ్డి (73) శుక్రవారం మధ్యాహ్నం కన్నుమూశారు. అనారోగ్యంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. విక్రమ్ రెడ్డి వెంపటి సర్పంచ్ గా, తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రజలకు ఎనలేని సేవలు అందించారు. గత కొంతకాలంగా అనారోగ్యం కారణంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. మృతి విషయం తెలిసిన ఎమ్మెల్యే మందుల సామెల్ విక్రమ్ రెడ్డి స్వగృహానికి చేరుకొని పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విక్రమ్ రెడ్డి తన రాజకీయ జీవితంలో అనేక అడ్డంకులను అధిగమించి గ్రామానికి నిస్వార్థ సేవను తన లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగారని అన్నారు. వెంపటి గ్రామం గొప్ప రాజకీయ నాయకున్ని కోల్పోయిందని అన్నారు. ఎమ్మెల్యే వెంట డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, సుంకరీ జనార్ధన్,దాయం సోమిరెడ్డి, సంజీవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సగ్గం నర్సయ్య, మాజీ సర్పంచ్ పద్మ సత్యనారాయణ గౌడ్, సూదగాని రాజయ్య, జెట్టి సోమయ్య, మాధరబోయిన రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం

## పేదలకు వరం సన్నబియ్యం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు





దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్): పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం ధర్మపురం గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు చేతుల మీదుగా సన్న బియ్యం చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలందరూ తినే విధంగా సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్న బియ్యం పంపిణీని లాంచనంగా ప్రారంభించడం జరిగింది. శుక్రవారం మన ధర్మపురంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది . తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోయిందని. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల కోసమే ఆలోచిస్తుందని అన్నారు. అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందే ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సజ్జన్, నరసింహ, దౌపటి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

# తిరుమలగిరి మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్





సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి) వ్యాపార వాణిజ్యపరంగా మూడు జిల్లాలకు కూడలి నియోజకవర్గం లోని అతిపెద్ద మార్కెట్ అయిన తిరుమలగిరి మార్కెట్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సో జు చామంతి నరేష్ శుక్రవారం నాడు హైదరాబాదులో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయికి వినతిపత్రం అందజేశారుగా , గతంలో ఎంతో అభివృద్ధి చెంది జిల్లాలోని పేరుగాంచిన తిరుమలగిరి మార్కెట్ కు గత పాలకులు నిధులు మంజూరు చేయకపోవడంతో అభివృద్ధిలో వెనుకబడిపోయిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న ప్రజాపాలన తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ సారధ్యంలో తిరుమలగిరి మార్కెట్ అభివృద్ధికి ఇతో దికంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే దూర ప్రాంతాల నుండి తమ సరుకులను కొనుగోలు చేయడానికి వచ్చే రైతులకు పలు సౌకర్యాలతో పాటు గ్రామా ల్లో సిసి రోడ్లు, మార్కెట్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి తాను కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని రైతులకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని అన్నారు. తిరుమలగిరి మార్కెట్ అభివృద్ధి పథంలో పయనించాలంటే నిధులు మంజూరు చేయాలని వారు కోరారు.

# గుగులోత్ విక్రమ్ మృతదేహానికి నివాళు లర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) : దేవరుప్పుల మండలం ఉమ్మడి ధర్మపురం నూతన గ్రామపంచాయతీ సిత్య తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుగులోతు విక్రమ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందాడు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతి చెందిన విక్రమ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, గండిపల్లి యాకయ్య, ఆలకుంట్ల యాదగిరి, నిలరపు పెద్ద వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసుల్లో మూలాలకు వెళ్ళి నేరస్తులను అరెస్టు చేయాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

హనుమకొండ, ఏప్రిల్ 4 (నమస్తే హైదరాబాద్)గంజాయి కేసుల్లో రవాణాకు పాల్పడే వ్యక్తులను మాత్రమే కాకుండా గంజాయిని అందించేవాడితో పాటు దానిని స్వీకరించే వ్యక్తులను అరెస్టు చేయాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. ఫిబ్రవరి నెల సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండిరగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండిరగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్ పిలిపించడం కాకుండా, అధికారులు రౌడీ షీటర్లను వ్యక్తిగతం కలుసుకోవడం లేదా పరిసరాల్లో వుందే వారి నుండి రౌడీ షీటర్ ప్రస్తుత స్థితిగతులను అరా తీయాలని, ఆస్తి నేరాలకు సంబంధించి అధికారులు జైలు నుండి విడుదలయ్యే నిందితుల సమాచారాన్ని సేకరించాలని, ఈ ఆస్తి నేరాల్లో పోలీస్ హట్ స్పాట్‌లుగా గుర్తించి, అధికంగా నేరాలు జరిగే ప్రాంతాల్లో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు ముమ్మరంగా నిర్వహించడంతో పాటు, ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ పోలీసులతో పాటు పోలీస్ స్టేషన్ అధికారులు సైతం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించాలని. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ తప్పనిసరిగా కేసులను నమోదు చేయాలని, ప్రధానంగా ప్రజావాణి నుండి ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్, జనగాం ఏఎస్పీ చైతన్య, ఏ.ఎస్పీ మనాన్‌భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.





## రాములు పెళ్లికి ముస్తాబోతున్న శ్వేతార్క ఆలయం



కాజీపేట, ఏప్రిల్ 4 (నమస్తే హైదరాబాద్)
కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో చైత్ర శుద్ధ పాడ్యమి నుండి శ్రీరామనవమి వరకు జరుగుతున్న చైత్ర వసంత నవరాత్రుల్లో భాగంగా ప్రతిరోజు కూడా సుందరకాండ పారాయణం, శ్రీమద్ రామాయణ పారాయణం హనుమాన్ చాలీసా విష్ణు సహస్రనామ స్తోత్రం శ్రీరాముని అష్టోత్తర శతనామావళి భాగంగా ఆరో తారీకు జరగనున్న సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవానికి సన్నాహాలు సిద్ధమవుతున్నాయని అలయ వర్గాలు తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా యొక్క కళ్యాణానికి కి పాల్గొని ఆ రామచంద్ర వారి యొక్క అనుగ్రహానికి కృపకు పాత్రులు కాగలరు వివరాలకు 93470 80055 నకు సంప్రదించగలరని దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ ఒక ప్రకటనలో తెలిపారు

## పరకాల పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి

హనుమకొండ, ఏప్రిల్ 4 (నమస్తే హైదరాబాద్)వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శుక్రవారం పరకాల డివిజన్ పరిధిలోని పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్



అధికారులకు పలుసూచనలు చేస్తూ నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ పాల్గోన్నారు.

## మహిళలచే సామూహిక కుంకుమ పూజ



కాజీపేట, ఏప్రిల్ 4 (నమస్తే హైదరాబాద్) శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం జూబ్లీ మార్కెట్ కాజీపేటలో వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు మహిళలచే శుక్రవారం సామూహిక కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించారు. 25 మంది మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. వచ్చిన వారందరూ కుంకుమ పూజలో పాల్గొని అమ్మవారికి వొడి బియ్యం సమర్పించినారు. నేటి రాత్రి 7:00 కి ఉత్సవమూర్తి ఆంజనేయ స్వామి వారికి సింధూరంతో సింధూరాభిషేకం జరుగుతుందని 6వ తేదీ ఆదివారం రోజున శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుతుందని 1016-00 రూపాయలు చెల్లించి కళ్యాణం లో పాల్గొనవచ్చని, పాల్గొనడానికి వీలుగాని పక్షంలో వారి వారి గోత్రనామాలచే కళ్యాణం జరిపించి వారికి స్వామివారి శేష వస్త్రాలు తలంబ్రాలు ఇవ్వడం జరుగుతుందని దేవాలయ పూజారి జగర్లపూడి శ్రీనివాస్ శర్మ తెలిపారు.

## శ్రీరామనవమికి హిందూ విజయ యాత్ర






కాజీపేట, ఏప్రిల్ 4 (నమస్తే హైదరాబాద్)
శ్రీరామనవమిని పురస్కరించుకొని హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో ఓరుగల్లులో శ్రీరామనవమి రోజున సాయంత్రం 4 గంటలకు హిందూ విజయ యాత్ర (బైక్ రైలీ ) నిర్వహించడం జరుగుతుందని హిందూ సేవా సమితి అధ్యక్షులు నాగపురి వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాత్ర కాజీపేట లోని కడిపికొండ బ్రిడ్జి వద్ద ప్రారంభమై సుబేదారి, హనుమకొండ చౌరస్తా మీదుగా పోచం మైదాన్ మీదుగా దుర్గేశ్వరాలయంలో పూర్తవుతుందని తెలిపారు. యాత్ర కి సంబంధించినటువంటి కరపత్రాలు వాల్ పోస్టర్స్ కాజిపేట లోని ప మీడియా పాయింట్లు శుక్రవారం లో సాయి శర్మ అయ్యగార్లచే వాల్ పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సాయి శర్మ పూజారి మాట్లాడుతూ ఇట్లాంటి శోభయాత్రలు హిందువులలో చైతన్యం ఐక్యతను నింపడానికి ప్రయత్నిస్తాయని అన్నారు. హిందూ సేవా సమితి అధ్యక్షులు నాగపురి వెంకటేష్ మాట్లాడుతూ శ్రీరాముడి 12 అడుగుల విగ్రహంతో భారీ శోభయాత్ర ఉంటుంది అని అన్నారు. వరంగల్ ట్రైసిటీస్ లోని రామభక్తులు హిందూ భక్తులు అయ్యప్ప స్వామి భక్తులు హనుమాన్ భక్తులు వేలాదిగ తరలి వచ్చి హిందూ విజయాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు నార్ల గిరి రామలింగం, కాయిత రాజు కుమార్, రాష్ట్రీయ హిందూ సేన రాష్ట్ర అధ్యక్షులు మండల భూపాల్, హిందూ సేవా సమితి సభ్యులు కార్యకర్తలు వెంకట్ రెడ్డి, గోగికర్ క్రాంతి రానా యాదవ్ నవీన్ వసంత్, గడ్డం భరత్, నిఖిల్, రవి, నవీన్,సురేష్,రాజేష్, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ స్థలం జోలికొస్తే ఊరుకోం ఎమ్మార్వో రజిని

పోచారం ఏప్రిల్ 4 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, మున్సిపల్ పరిధిలోని నారపల్లి సర్వేనెంబర్ 56 ప్రభుత్వ భూమిలో శుక్రవారం కొత్త బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది, 15 రోజుల క్రితం ప్రభుత్వ భూమిలో ఏర్పాటుచేసిన బోర్డులను భూ కబ్జాదారులు తొలగించడం పట్ల ఎమ్మార్వో రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని కానీ, హెచ్చరించే బోర్డులను గాని తొలగించిన ఎడల వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో తెలిపారు. కొత్త బోర్డును ఏర్పాటు చేసి సిబ్బందితో సర్వేనెంబర్ 56 లో నటించడం జరిగింది, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిరాం, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## పేద వర్గాలకు అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ

### కన్న తల్లిలా కడుపు నింపే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
### ప్రజా పంపిణీ ద్వారా నిరుపేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ
### అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నమస్తే హైదరాబాద్ : :రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఉపయోగపడే పథకం సన్న బియ్యం పంపిణీ పథకమని మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్,చాగల్, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రం, చెల్పూర్ మండలం శ్రీపతిపల్లి,మల్కాపూర్,చిన్న పెండ్యాల గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్దవాళ్ళు,పేదవాళ్ళు అనే తేడా లేకుండా దేశంలోనే మొట్ట మొదటిసారిగా తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, అదనపు భారం పడుతున్న పేద ప్రజలకు ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.ఇక పై రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకూడదు,దళారుల మాటలు నమ్మి సన్న బియ్యం అమ్ముకోకూడదని సూచించారు.ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు,కలెక్టర్లు తినే బియ్యమే రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది ఈ బియ్యాన్ని వండుకోవాలి,వాడుకోలని కోరారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకునే విధంగా పని చేస్తానని హామీ ఇచ్చారు.గత 15ఏళ్లుగా నియోజకవర్గాన్ని పట్టించుకోని వారుప్రెస్ మీట్లు పెట్టి చిల్లర మాటలు మాట్లాడుతున్నారు.ఎమ్మెల్యేగా ఎన్నికైన ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్ల నిధులు తీసుకువచ్చి స్వయంగా ముఖ్యమంత్రిని తీసుకువచ్చి శంకుస్థాపన చేయించానని తెలిపారు.రెండు సంవత్సరాలు తిరిగే లోగ స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మారబోతున్నాయని అన్నారు.నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రవే నని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు,అధికారులు,కార్యకర్తలు,మహిళలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



NH paper 05-04-25 (4).pmd 4 4/5/2025, 12:37 AM

# మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి

## మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తుంది

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హనుమకొండ, ఏప్రిల్ 4, నమస్తే హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల లోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పరకాల నియోజకవర్గ పరిధిలోని గీసుకొండ, సంగెం, ఆత్మకూర్, దామెర మండలాలకు సంబంధించి కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి గా హాజరైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి సంబంధించి మాటల వరకే పరిమిత కాకుండా మహిళా సాధికారత విషయంలో నేనున్నా అంటూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అండగా ఉంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు అందరూ కూడా ఓరుగల్లు పట్టణానికి సంబంధించి అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మంచి పాలసీ విధానాలతో ప్రజలకు ఉపయోగపడే ప్రగతిశీల కార్యక్రమాలను ఖచ్చితంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వము వచ్చిన తర్వాత 57వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన విషయం మీ అందరికీ తెలుసేనని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళలను లక్షాధికారిని చేస్తామన్నప్పుడు కొందరు అవహేళన చేసి మాట్లాడారని పేర్కొన్నారు. కానీ మహిళా వడ్డీ లేని రుణాలను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. మహిళల జీవితాల్లో మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఇంకా పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్లాలి ఆ ప్రయత్నంలోనే మరొక సంకల్పం చేపట్టిందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళుతుందన్నారు. మహిళలకు ఏదైనా పనిని అప్పగిస్తే విజయవంతంగా ముందుకు తీసుకెళ్తారు అనే గట్టి నమ్మకంతో ముందుకువెళ్తున్నట్లు తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు స్వయం ఉపాధి పథకాలను పెద్ద ఎత్తున తీసుకెళ్దామన్నారు. చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహిద్దామన్నారు. పదిమంది కలిసి మధ్యస్థాయి పరిశ్రమను ఏర్పాటు చేసుకోవడానికి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలో సంబంధించిన పారిశ్రామికవేత్తలతో మాట్లాడి శిక్షణ




పొందిన వాళ్లు ఉపాధి అవకాశాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలంలో ఒక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కుట్టు శిక్షణ కేంద్రాలను నడుపుతున్న దాంట్లో నైపుణ్యాన్ని పెంచుకొని ఇక్కడే ఉపాధి పొందే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మహిళలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో మీకు కూడా శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి కూడా పెద్ద ఎత్తున మహిళలను ఆర్థికాభివృద్ధిలో నడిపించే విధంగా ముందుకు తీసుకెళ్లాలని, డె యిరీ పరిశ్రమ ఏర్పాటుచేసి పాల ఉత్పత్తికి సంబంధించిన పరిశ్రమలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలనే ఒక సంకల్పంతో ముందుకు వెళ్తామ న్నారు. వీటి ఏర్పాటు ద్వారా పదిమందికి ఉపాధితో పాటు ఆర్థిక పురోగతి సాధించేందుకు దోహదపడుతుందన్నారు. అదేవిధంగా ఇక్కడ ఒక వాణిజ్య కేంద్రాన్ని ఏర్పాటుకు ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే యోచిస్తున్నారని అన్నారు. పరకాల ఒక ప్రధానమైన కేంద్రంగా ఏర్పాటు చేయాలని, వాణిజ్య కేంద్రంగా ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ముందుకు వెళుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అందరూ మీ వైపు చూస్తున్నరని, మీరు క్రియాశీలకంగా పని చేస్తారని ఆకాంక్షించారు. మహిళా సాధికారతకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మనము ఉత్పత్తి చేసే ప్రతి ఒక్క ఉత్పత్తి దేశ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలకు సంబంధించి వారి ఉద్యోగాలు మాకు కావాలి అన్నప్పుడు వారే మీ దగ్గరికి వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి గ్రామీణ ప్రాంతంలో మీ ఇంటి దగ్గరే ఉద్యోగ అవకాశాలు ద్వారా పదిమందికి మేలు చేయాలన్నారు. కొత్తతరహా పరిశ్రమల ఏర్పాటు చేయాలని ఆలోచనతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మరొక పథకం రాజీవ్ యువ వికాసం తీసుకువచ్చిందన్నారు. రాజీవ్ వికాసం పథకానికి సంబంధించి మహిళలు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రావడం సంతోషకరంగా ఉందన్నారు. పరకాల నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అంశాలలో మంత్రి శ్రీధర్ బాబు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ట్రైనింగ్ సెంటర్స్ ఏర్పాటు చేస్తే తానే స్వయంగా వచ్చి ప్రారంభిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ఇద్దరూ కూడా పరకాల నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో సహకరిస్తున్నారని, ఈ సందర్భంగా ఇరు జిల్లాల కలెక్టర్లకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. మహిళలు అంటే తనకి ఎంతో ఎక్కువ గౌరవమని అన్నారు. డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి మండలంలో మండల బిల్డింగ్ ఏర్పాటు చేయడమే కాకుండా పాకాల మహిళా బ్యాంక్ అని దేశంలోనే ఫస్ట్ టైం డ్వాక్రా గ్రూపులతోటి మహిళా బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గ పరిధిలో మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం రెండు సెంటర్స్ ఏర్పాటు చేసుకున్నామని, ఇంకొకటి పరకాలలో ఏర్పాటు చేసుకునేందుకు సహకరించాలని మంత్రిని కోరారు. వివిధ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడంలో అన్ని శాఖల అధికారులు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. పాల ఉత్పత్తి రంగంలో రైతులను ప్రోత్సహించేందుకు రైతులను శిక్షణ కోసం ముల్కనూరు డెయిరీ లో బ్యాచుల వారీగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 54 గ్రూపులు రిజిస్ట్రేషన్ కూడా అయిపోయిందన్నారు. ఇంట్లో ఆడబిడ్డ సంపాదించడం నేర్చుకుంటే కుటుంబం మొత్తం బాగుపడుతుందని, మీరు పునాది ఎంత బలంగా చేసుకుంటే మీ పిల్లలు భవిష్యత్తు అంత బలంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 50వేల రూపాయల నుంచి 4 లక్షల రూపాయల వరకు వివిధ యూనిట్ల నెలకొల్పి ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు సబ్సిడీని అందజేస్తుందని, రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలు వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ప్రయత్నం చేస్తున్నారు కనుక ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వివిధ కంపెనీల వారితో సమావేశమై మహిళలకు ఉపాధి విషయమై మాట్లాడారని పేర్కొన్నారు. కుట్టు శిక్షణలో నైపుణ్యం కలిగిన మహిళలకు ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. దాదాపు పదివేలు కంటే ఎక్కువ మందికి ఉద్యోగం కల్పించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం నాలుగు సెంటర్స్ ఏర్పాటు చేసి అక్కడ కావాల్సిన సదుపాయాలు అన్ని కూడా కల్పించినట్లు తెలిపారు. ఇతర మండలాల్లో కూడా ఇలాంటి ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఎవరైతే శిక్షణ పొందుతున్నారో కంప్లీట్ 30 రోజులు వాళ్ళు వదలకుండా ట్రైనింగ్ తీసుకోవాలన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గ పరిధిలో కుట్టు శిక్షణ కేంద్రాలను మార్చి 8 నాడు సంగెం, గీసుకొండ మండలాల్లో రెండు శిక్షణా కేంద్రాలని ప్రారంభించుకున్నామని అన్నారు. కుట్టులో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దీంట్లో ఫోర్ వీక్స్ లో ఫస్ట్ వీక్ బేసిక్ ట్రైనింగ్ అనేది ఇచ్చారని, ఇందులో నార్మల్ స్టిచ్చింగ్ మిషన్స్ మీద ట్రైనింగ్ ఇచ్చిన తర్వాత రిమైనింగ్ త్రీ వీక్స్ అడ్వాన్స్ ట్రైనింగ్ అండ్ డిఫరెంట్ టైప్స్ ఆఫ్ స్టిచింగ్ నుంచి మహిళలకు మాస్టర్ ఫైనర్ల ద్వారా శిక్షణనిచ్చినట్లు తెలిపారు. అడ్వాన్స్ ట్రైనింగ్ ఏదైతే అవసరమో ఆ కంపెనీలో ఉద్యోగం పొందడానికి దానిమీద బేసిక్ ట్రైనింగ్ అండ్ అక్కడ ఉద్యోగం పొందితే ఎలాంటి ఫెసిలిటీస్ ఉంటాయి ఇలాంటి బేసిక్ నాలెడ్జ్ వాళ్లకి ఇచ్చారని పేర్కొన్నారు. సార్ అండ్ ఇది అయిన తర్వాత లాస్ట్ వన్ టు డేస్ వాళ్ళకి అసెస్మెంట్ అనేది తీసుకున్న తర్వాత షార్ట్ లిస్ట్ అయిన పీపుల్ నుంచి ఒక 20 మందిని సెలెక్ట్ చేశారని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ ను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, కె ఆర్ నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ వరంగల్ డిఆర్డిఓ లు మేన శ్రీను, కౌసల్యా దేవి, పరకాల ఆర్డిఓ నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం

## అధ్యక్షుడిగా నాగుర్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి నాగరాజు, కోశాధికారిగా నరసింహారెడ్డి ఎన్నిక

## ది ఫర్టిలైజర్స్ ,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక





హనుమకొండ, ఏప్రిల్ 4 (నమస్తే హైదరాబాద్)వరంగల్ శివనగర్ లోని ది ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎన్నికల అథారిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సభ్యులు సదానందం,వెంకట్రావు లు అధ్యక్షులుగా నాగుర్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి నాగరాజు,కోశాధికారిగా బొద్దిరెడ్డి నరసింహారెడ్డిని ప్రమాణం స్వీకారం చేయించారు.అనంతరం ప్రమాణ స్వీకారం చేసినటువంటి వారిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డీలర్స్ మరియు కార్యవర్గం సహాయ సహకారాలతోనే అన్ని పనులను పూర్తి చేశామని మునుముందు మీ యొక్క సహాయ సహకారాలు ఇలానే ఉండాలని అన్నారు. డీలర్స్ శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి నాగరాజు అసోసియేషన్ ఆర్థిక లావాదేవిలను వివరించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల నుండి సుమారు 500 మంది అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కొండాపూర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట : ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని ఓయూ ప్రొఫెసర్స్ కాలనీలో రూ. 60 లక్షల 70 వేల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నిధులతో పాటు సీఎస్ఆర్ సహకారంతో రహదారుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. కాలనీలు, బస్తీలను చిత్తశుద్ధితో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. శేరిలింగంపల్లిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ఘట్కేసర్ ఏప్రిల్ 4 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శనివారం (05.04.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 11.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, బాలాజీ నగర్, మధ్యాహ్నం1500 నుండి 1600 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఏదులాబాద్ విలేజ్.

పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (05.04.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 10.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అన్నా నగర్, డాక్టర్స్ కాలనీ, జోడిమెట్ల ఎక్స్ రోడ్, అరుంధతి కాలనీ, హూడ కార్తికేయ, కాకతీయ నగర్, స్వర్ణగిరి కాలనీ, వైష్ణవి కాలనీ, చౌదరి కూడా విలేజ్. ఉదయం10.30 నుండి 11.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సింగపూర్ టౌన్షిప్ బ్లాక్ ఏ1 టూ ఏ 23, ఏ 36 టు ఏ50 , సి4 టు సి10, పల్లవి మోడల్ స్కూల్, డి వన్ ఫేజ్ 2. మధ్యాహ్నం1500 నుండి 1600 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, పోచారం అగ్రికల్చర్ ఏరియా, మధ్యాహ్నం1600 నుండి 1700 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఆర్ జి కే బ్లాక్, ఆర్ఎన్ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్, సాయి నగర్, ఎమరల్డ్ హైట్స్, సూర్య నగర్, సప్తగిరి కాలనీ, రేవతి రైస్ మిల్, నారపల్లి వీకర్ సెక్షన్, ఏరియా నియర్ అంజనేయ స్కూల్, డాక్టర్స్ కాలనీ, జోడిమెట్ల ఎక్స్ రోడ్, అశోక్ లేలాండ్ షోరూం నియర్ బై, రాజా ఫుడ్స్ నియర్ బై. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# ఆలయ చైర్మన్ గా ఉద్యమ నాయకునికి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మందుల సామెల్

## ఆలయ చైర్మన్ ఎనగందుల సంజీవ ఎన్నిక పట్ల హర్షం



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 4 : తుంగతుర్తి పట్టణ కేంద్రానికి చెందిన పద్మశాలి ముద్దుబిడ్డ ఉద్యమ నాయకుడు ఎనగందుల సంజీవను బహుముఖ పోటీలో ఉన్నప్పటికీ శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్గా, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు శుక్రవారం ఎంపిక చేయడం పట్ల పద్మశాలి కులస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రానున్న శ్రీరామనవమి పండుగను ఐకమత్యంతో కలిసి పనిచేసి విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు. ఆలయ అభివృద్ధిలో అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# డంపింగ్ యార్డ్ ప్రక్షాళన చేపట్టండి

## నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

## కమిషనర్ తో కలిసి వివిధ అంశాలపై అధికారులతో సమీక్ష

హనుమకొండ, ఏప్రిల్ 4 (నమస్తే హైదరాబాద్)

రాంపూర్ డంపింగ్ యార్డ్ పక్షాలనా చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి వివిధ అంశాలపై సమీక్షించారు. నగరంలోని రాంపూర్ డంప్ యార్డు ను ప్రక్షాళన చేయడానికి ఇటీవల హన్మకొండ వరంగల్ జిల్లా ల కలెక్టర్లు కమిషనర్ ముఖ్య ఆరోగ్యాధికారి ఎస్ ఈ లు హైదరాబాదులోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ను క్షేత్ర స్థాయిలో సందర్శించి అక్కడ అవలంబిస్తున్న చెత్త నిర్వహణ విధానాలను రాంకీ ప్రతినిధుల ద్వారా తెలుసుకొవడం జరిగిన నేపథ్యం లో రాంపూర్ డంప్ యార్డ్ ను ప్రక్షాళన చేయడానికి రాంకీ ప్రతినిధులు శుక్రవారం నగరానికి చేరుకొని డంప్ యార్డ్ స్థితి గతులను క్షేత్రస్థాయిలో అధ్యాయం చేసిన నేపథ్యంలో రామ్ కి ప్రతినిధులు మేయర్ కమిషనర్ ను కలిసి డంప్ యార్డు స్థితిగతులను వివరిస్తూ దంపు యార్డును సమగ్రంగా అధ్యయనం చేయడానికి వారం రోజుల సమయం అవసరమని జవహర్ నగర్ డంప్ యార్డ్ స్ఫూర్తి గా రామ్ పూర్ డంప్ యార్డు ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ఇందుకోసం డిపిఆర్ ను రూపొందించడం జరుగుతుందని అందుకు అనుగుణంగా డంప్ యార్డ్ ప్రక్షాళన చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు జీ డి)చేపట్టడం లో భాగం గా ఎస్ టి పి.లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఇందుకోసం వెంటనే స్థలాలను గుర్తించాలన్నారు. స్మార్ట్ సిటీ పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని, పనుల్లో వేగం పెంచి అవసరం మేరకు ఎక్కువ మొత్తంలో లేబర్ ను పెంచి పనులను వేగవంతం గా పూర్తి చేయాలని మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి డా. రాజారెడ్డి, ఈ ఈ లు శ్రీనివాస్ సంతోష్ బాబు మహేందర్ మాధవి లత స్మార్ట్ సిటీ, రాంకి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి నేతృత్వంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం





నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : ఏఐసీసీ,తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు గౌరవ ఎమ్మెల్సీ శ్రీ.బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు,రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి నేతృత్వంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం శుక్రవారం శేరిలింగంపల్లి/చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మదీనగూడా కిన్నెర గ్రాండ్ హెూటల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి జనరల్ సెక్రటరీ,కనెక్ట్ సెంటర్ ఇంచార్జ్ దుర్గం భాస్కర్ ఏఐసీసీ కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్,చేవెళ్ల/శేరిలింగంపల్లి నియోజకవర్గ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ టీపీసీసీ కోఆర్డినేటర్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ భీమ్ భరత్ గారు,గౌరవ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ ,.పూజిత గౌడ్ పాల్గొని నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సందేశని కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించి,కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత్ దేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని,గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమనపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదని,రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ,గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీస్కొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కలరాస్తున్నదని అన్నారు.భారత్ దేశం మన ఉమ్మడి బాధ్యత భారత్ దేశం మన కుటుంబం,మన సమాజం,మన ఆశ ఆకాంక్ష,మనం అనే భావనే మన జాతీయతా,జాతీయ భావనతో దృఢమైన సమాజాన్ని నిర్మిద్దాం,రాజ్యాంగం చూపిన మార్గంలో పయనిద్దాం అని అన్నారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను,మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని "అవమానించేలా" పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి పిలుపు ఇచ్చిందని.

జాతి ఐక్యత ముఖ్యం అని మహాత్మాగాంధీ గారు పేర్కొన్న మాటలను గుర్తు చేస్తూ,డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని. "మహాత్మాగాంధీ" చూపిన బాటలో ముందుకు సాగాలని,''అంబేద్కర్'' గారు అందించిన "రాజ్యాంగాన్ని"అనుసరిస్తూ మనం అందరం ఈ మూడు సూత్రాలతో దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందని,జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కోర్డినేటర్,కాంటెస్టడీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మహిళా అధ్యక్షులు,మహిళా నాయకులు,టెంపుల్ కమిటీ మెంబర్స్,యూత్ కాంగ్రెస్,ఎన్.ఎస్.యు.ఐ నాయకులు,మైనారిటీ నాయకులు, ఎస్.సి,బీసీ,ఓసి,ఎస్టీ,మైనారిటీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏడెల్లి యాకయ్య ను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన నల్ల శ్రీరాములు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ): పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ,ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు.దేవరుప్పుల మండలం ధర్మపురం గ్రామానికి చెందిన ఏడెల్లి యాకయ్య అనారోగ్యం తో జనగాం ఏరియా హాస్పిటల్ లో చికిత్య పొందుతుండగా శుక్రవారం విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు వారి దగ్గరికి వెళ్లి పరామర్శించి మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందజేసిన నల్ల శ్రీరాములు,

ఈ కార్యక్రమంలో, జనగాం జిల్లా కౌన్సిలర్ శ్రీను , మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు , దౌపటి రవి ,సోషల్ మీడియా లోడంగి అశోక్ యాదవ్ ,మాసంపల్లి సాత్విక్ , కొంగరి ఉమేష్ , చింత నిఖిల్ ,బాషిపాక కుమార్ ,మధు యూత్ నాయకులు తదితరులున్నారు .

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

## వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



నమస్తే హైదరాబాద్ : :దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.శుక్రవారం వర్ధన్నపేట మండలం కడారిగూడెం గ్రామంలోని రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీని వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకంగా చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రాష్ట్రంలో నిరుపేదల ఆకలి తీర్చేందుకు దేశంలోనే మొట్ట మొదటిసారిగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నందున సీఎం రేవంత్ రెడ్డి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందని తెలిపారు.తెల్ల రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణిలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని అలాగే పేద ప్రజల కడుపు నింపాలనే ఉద్దేశ్యంతో పేద ప్రజలకు రేషన్ షాప్ ల ద్వారా ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చరిత్రత్మాకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పింగిలి రాజ మల్లారెడ్డి,నాయకులు, వంగాల రామచంద్రా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాంపెల్లి రవీందర్,కాంగ్రెస్ పార్టీ మహిళా మండల నాయకురాలు తీగల సునీత గౌడ్,కుందూరు యాకూబ్ రెడ్డి,ఎలపాటి పెద్ద తిరుపతి రెడ్డి,కార్యకర్తలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని అణచివేయాలని చూస్తున్న బీజేపీ

## జోరుగా సాగిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ యాత్ర




నమస్తే హైదరాబాద్ : :కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అణచివేయాలని చూస్తుందని జై బాపు,జైభీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమ వర్దన్నపేట పట్టణ ఇంచార్జ్ జనగాం రమేష్ గౌడ్ అన్నారు.శుక్రవారం వర్దన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్దన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ వర్దన్నపేట మున్సిపల్ పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జై బాపు,జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమ ఇంచార్జ్ జనగాం రమేష్ గౌడ్ పర్యవేక్షణలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్,మహాత్మ గాంధీల ఫోటోలు,భారత రాజ్యాంగం బుక్,రాజ్యాంగ పీఠికలను చేత పట్టుకొని ప్రజలకు రాజ్యాంగ విలువలను తెలియపరుస్తూ,రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని బీజేపీ ప్రభుత్వం చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తూ పాదయాత్ర చేశారు.పట్టణ కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం నుండి మొదలై ప్రతి వార్డు గుండా వెళుతూ పిరంగిగడ్డ వరకు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాయపర్తి మండల కోఆర్డినేటర్ మహమ్మద్ ఆఫ్సర్, ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్,నాయకులు సమ్మెట సుదీర్ గౌడ్,సిలివేరు శ్రీధర్ యాదవ్,ఎండీ. అన్వర్,తుమ్మల రవీందర్, చీటూరి రాజు,మంచాల రామకృష్ణ,ఐత సుధాకర్, కొండేటి బాలకృష్ణ,బచ్చు గంగాధర్ రావు,ఎండీ. షబ్బీర్ అహ్మద్,సమ్మెట రాంబాబు,బెజ్జం పాపారావు,అన్మిరెడ్డి రాంచంద్రారెడ్డి,భీమా నాయక్, అంగోతు బిక్షపతి,బాబూలాల్,దుబ్బాక శివ,జన్ను బిక్షపతి,ఎర్ర శ్రీకాంత్,కొండేటి మహేందర్,ఎండీ, సోహెల్,పాక సుజాత,బొంత కాంతం,కొండేటి సుధాకర్,ముంజ కృష్ణ,విలాసారపు వెంకట్, గోధుమల విక్రమ్,చందు రవి,బక్కతట్ల వెంకన్న, జక్కుల సాయిలు,ఎస్కె షబ్బీర్,నందిపాక భాస్కర్, దొమ్మటి పృథ్వి,కుదురుపాక ప్రసాద్,నాయిని రాజురెడ్డి,బేతి మధుకర్,తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

నమస్తే హైదరాబాద్ : మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ పిలుపునిచ్చారు.శుక్రవారం వర్దన్నపేట మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలిలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహనీయుల స్ఫూర్తి యాత్ర కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సయ్య హాజరై మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో మహనీయుల జయంతి సందర్భంగా మండల కేంద్రంలో మహనీయుల స్ఫూర్తి యాత్రను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ ఏప్రిల్ 5వ తేదీన బాపు జగ్జీవన్ రామ్,ఏప్రిల్ 11వ తేదీన మహాత్మ జ్యోతిరావు పూలే,ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 5వ తేదీ నుండి ఏప్రిల్ 14వ తేదీ వరకు వర్ధన్నపేట మండలంలోని గ్రామాలలో మహనీయుల స్ఫూర్తి యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ యాత్రలో భాగంగా మహనీయుల జీవిత చరిత్రలను ప్రతి గడపగడపకు చేరవేసి వారి ఆశయాలను కొనసాగింపుగా యువతలో చైతన్యాన్ని



కల్పిస్తూ విద్య,ఉద్యోగ,వ్యాపార రంగాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలను చైతన్య పరుస్తూ అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా మహనీయుల జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరిపట్ల అంజయ్య,ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్,టిఎంఆర్పిఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్,జాతీయ బీసీ సంక్షేమం సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య,తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్,ప్రజా పార్టీ రాష్ట్ర నాయకులు మల్లెపాక చంద్రమౌళి,వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి,తెలంగాణ అంబేద్కర్ సంఘం వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు నందిపాక భాస్కర్,స్వామి,ఎస్టి నాయకులు భీమా నాయక్,అంబేద్కర్ సంఘం నాయకులు కుమారస్వామి,గణేష్,ప్రభాకర్,రమేష్,లాలు నాయక్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమతో వ్యవహరించాలి

## హనుమకొండ ఆర్డీఓ రమేష్ రాథోడ్







నమస్తే హైదరాబాద్ : :మానవ సేవే మాధవ సేవ అని మానసిక దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమ పూర్వకంగా వ్యవహరించాలని హనుమకొండ ఆర్డీఓ రమేష్ రాథోడ్ అన్నారు. అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన శుక్రవారం హన్మకొండ ఆర్డీఓ రమేష్ రాథోడ్ జన్మదినోత్సవ వేడుకలను స్పందన మానసిక దివ్యాంగుల,బధిరుల ఆశ్రమంలో నిర్వహించారు. ముందుగా పిల్లల మధ్య కేక్ కట్ చేసి అనంతరం పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలు అందించి పండ్లు,స్వీట్లు అందజేసారు.ఈ సందర్భంగా ఆర్డీఓ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ తన పుట్టినరోజు ఈ కల్మషం ఎరుగని ఈ మానసిక దివ్యాంగుల పిల్లల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని,వీరికి తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్,అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఇలా అందరికి స్ఫూర్తినిచ్చేలా తమ జన్మదినోత్సవాలు,ఇతర ముఖ్యమైన దినోత్సవాలని ఇలా దివ్యాంగులు,అనాధల మధ్య చేసుకోవడం చాలా అభినందించదగిన విషయమని అన్నారు.దివ్యాంగుల సేవ దైవసేవ అని అన్నారు, ప్రతి ఒక్కరూ ఇలా చేయడం,వీరి పట్ల ప్రేమగా వ్యవహరిస్తే వీరికి అందరూ ఉన్నారన్న భావన కల్పించిన వారమవుతామన్నారు.పిల్లలు ఆట, పాటలతో అలరించారు.ఈ కార్యక్రమంలో స్పందన ఆశ్రయం నిర్వాహకురాలు సుచరిత,హరిత,అలేఖ్య, భార్గవి,తదితరులు పాల్గొన్నారు.

# టీజీ క్యాబ్,డీసీసీబీలు మెరుగైన ఫలితాలు సాధించడంలో ఉద్యోగుల పాత్ర కీలకం

## 10 వ వార్షికోత్సవ వేడుకల్లో టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు





నమస్తే హైదరాబాద్ : :టీజీ క్యాబ్ బ్యాంక్ నిర్దేశించిన లక్ష్యాలను,ఋణాల వసూళ్లలో అనుకున్నది సాధించడానికి,మెరుగైన ఫలితాలు రావడానికి,డీసీసీ బ్యాంకులలో కూడా మెరుగైన ఫలితాలను తీసుకొచ్చి పురోగతి సాధించడంలో ఎంతో కృషి చేసిన టీజీ క్యాబ్,డీసీసీబీ ఉద్యోగులకు టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పేరు పేరునా అభినందనలు,ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ గా ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కొత్త కురుమ సత్తయ్య,ఎండీవై కృష్ణా రావు,సిజిఎం జ్యోతి, జీఎంలు,డిజిఎంలు,ఏజిఎంలు,బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## వర్దన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్






నమస్తే హైదరాబాద్ : :నిరుపేదల ఆకలి తీర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందని, ప్రజలు సన్నబియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వర్దన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్ అన్నారు.శుక్రవారం వర్దన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డీసీ తండా, గుబ్బేటి తండాలోని రేషన్ షాప్ నెంబర్ 30,31లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ విజయ్ సాగర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి కుటుంబంలో ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు చెన్న శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమా నాయక్,తారాబాయి, రేషన్ డీలర్లు వినోద్,వర్జన్,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఒలంపియాడ్ లో బంగారు పతకం సాధించిన విద్యార్థిని సహస్ర



నమస్తే హైదరాబాద్ : జాతీయస్థాయిలో జరిగిన మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో బంగారు పతకాన్ని సాధించిన విద్యార్థి సహస్ర దీపాలని పాత్ పెండర్ స్కూల్ యాజమాన్యం అభినందించింది. సహస్ర తల్లిదండ్రులు మాట్లాడుతూ సహస్ర చిన్నప్పటి నుంచి తెలివైన విద్యార్థిని అని గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందని అలాగే ముందు భవిష్యత్తులో సహస్ర సాధన ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు.తమ కూతురును ఐఏఎస్ ఆఫీసర్ చేయాలనే విషయంలో అన్ని విషయాల్లో అండదండగా ఉండి ముందుకు సాగించడానికి ముందు ఉండి నడిపిస్తున్నామని సహస్ర తండ్రి శ్రీరామ్ భూపాల్ తెలిపారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘం వర్ధన్నపేట పట్టణ అధ్యక్షుడిగా నందిపాక భాస్కర్



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ అంబేద్కర్ సంఘం వర్ధన్నపేట పట్టణ అధ్యక్షుడిగా నందిపాక భాస్కర్ ను నియమించినట్టు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య తెలిపారు. శుక్రవారం వర్దన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో భాగంగా వర్ధన్నపేట పట్టణ అధ్యక్షుడిగా నందిపాక భాస్కర్ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య ప్రకటించారు.ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యకర్త వర్ధన్నపేట అభివృద్ధి ఆకాంక్షనీయులు నందిపాక భాస్కర్ అంబేద్కర్ ఆశయాల్లో నిరంతరం పాల్పంచుకుంటూ చేసిన సేవను గుర్తించి వర్ధన్నపేట పట్టణ అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా నందిపాక భాస్కర్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య,వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్,జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకంతో వర్ధన్నపేట పట్టణంలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రచారం చేస్తూ అంబేద్కర్ వాదాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు.

## బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



నమస్తే హైదరాబాద్ : :బాబూ జగ్జీవన్ రామ్ 186వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్మరించుకున్నారు.ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని,ఆయన సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు.ఆయన మార్గం ఎప్పటికీ ఆచరణీయమని అన్నారు.మంచి జాతీయ నాయకుడుగా,పార్లమెంట్ సభ్యులుగా,కేంద్ర మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని ఎంపీ చెప్పారు.ఆయన తన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారని,ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసారని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.


## మూడు పూటల కడుపునిండా పట్టెడన్నం పెట్టాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య



నమస్తే హైదరాబాద్ : నిరుపేదలకు మూడు పూటల కడుపునిండా పట్టెడన్నం పెట్టాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య అన్నారు.స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్దన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య,వర్దన్నపేట స్పెషల్ ఆఫీసర్ డిడబ్ల్యూఓ రాజమణి,నల్లబెల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్,వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న,ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం లు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం చేయని ఒక గొప్ప మహత్తర కార్యక్రమాన్ని పేదల కొరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించడం చాలా సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది నిరుపేదలు మూడు పూటలా కడుపునిండా పట్టెడన్నం రేషన్ షాపుల ద్వారా అందించాలనే సదుద్దేశ్యంతో కార్యక్రమన్ని ప్రారంభిచడం జరిగిందన్నారు.వరంగల్ జిల్లా యూత్ నాయకులు బిర్రు రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల కొరకు నిరంతరం కృషి చేసే పార్టీ అని,కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో అన్ని రంగాల్లో దూసుకెళ్తున్న తెలంగాణ రాష్ట్రం,పేద ప్రజల ఆత్మగౌరవం కొరకు ఏ కార్యక్రమమైన చేయడం కొరకు ప్రభుత్వం ఏ విషయంలోనూ వెనుకడబోదని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్,ఇందిరమ్మ ఇళ్ల కమిటి సభ్యులు బిర్రు యాకయ్య,బిర్రు చంద్రయ్య, పురుగుజ కవిత,సోమల కుమార్,నల్లబెల్లి గ్రామ పార్టీ సీనియర్ నాయకులు జక్కి గోపాల్,గిరగోని యాదగిరి,సంపత్ రావు,పోల్సాని దేవేందర్, చిన్నబోయిన వెంకన్న,బిర్రు చందర్,గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బొచ్చు కుక్కలాంటోడు పల్లా రాజేశ్వర్ రెడ్డి



**అహంకారం,బలుపుతో మాట్లాడుతున్నాడు**

**అధికారాన్ని,కేసీఆర్ ను అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా సంపాదించాడు**

**అవినీతి,అక్రమాలకు పాల్పడిన పల్లాకు నా గురించి మాట్లాడే అర్హత లేదు**

**జిల్లాకు,నియోజకవర్గానికి నువ్వు ఏం చేశావో... నేను ఎం చేశానో మాట్లాడటానికి నేను సిద్ధం**

**ఎమ్మెల్యే పల్లా,మాజీ ఎమ్మెల్యే రాజయ్య చౌకబారు విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్న**

నమస్తే హైదరాబాద్ : :పల్లా రాజేశ్వర్ రెడ్డి అవినీతి,అక్రమాలతో అడ్డగోలుగా సంపాదించిన పైసల బలుపుతో అజ్ఞానంతో మాట్లాడుతున్నాడని మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రస్థాయిలో ద్వజమెత్తారు. చిల్పూర్ మండలం చిన్నపెండ్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్ల నిధులు మంజూరు తీసుకువచ్చిన పనులకు సంబంధించిన జీవోలను కూడా ప్రజలందరి ముందు ఉంచానని తెలిపారు. నియోజకవర్గ చరిత్రలో ఏనాడూ లేని విధంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయించినట్లు వెల్లడించారు.శంకుస్థాపన చేసిన పనులు టెండర్లు పూర్తి అయి పనులు ప్రారంభం అవుతున్నాయని తెలిపారు.సీఎం శంకుస్థాపన చేసిన 29 శిలా ఫలకాలకు సంబంధించిన పూర్తి వివరాలను తెలిపేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. అభివృద్ధి నిధులకు సంబంధించి నేను చెప్పిన మాటలు అబద్ధం అని నిరూపిస్తే ప్రజలకు క్షమాపణ చెబుతానని,నిజమని తెలితే నువ్వు క్షమాపణ నువ్వు చెబుతావా అని సవాల్ విసిరారు.కేసీఆర్ చుట్టూ కుక్కలా తిరిగిన పల్లా రాజేశ్వర్ రెడ్డి అధికారాన్ని,కేసీఆర్ ను అడ్డంపెట్టుకొని అక్రమంగా వందల కోట్ల ఆస్తులు సంపాదించి ఇప్పుడు అహంకారంతో,పైసల బలుపుతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.బిఆర్ఎస్ పార్టీని భ్రష్టు పట్టిచ్చిందే పల్లా రాజేశ్వర్ రెడ్డి అని ఆరోపించారు.జనగామలో నీ గెలుపు ఏ రకంగా వచ్చిందో అందరికీ తెలుసన్నారు.తెలంగాణ ప్రజలు కేసీఆర్ కే కర్రు కాల్చి వాత పెట్టారని,మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో వచ్చిన మెజారిటీనే దానికి నిదర్శనమని తెలిపారు.అహంకారం తగ్గించుకొని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. కేవలం కాంగ్రెస్ పార్టీపైన,ప్రభుత్వ పథకాలపైన విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నా గురించి మాట్లాడే అర్హత గాని,స్థాయి గాని పల్లా రాజేశ్వర్ రెడ్డికి లేవని స్పష్టం చేశారు.దేవాదుల ప్రాజెక్టు తల ఎక్కడ ఉందో... తోక ఎక్కడ ఉందో తెలియని వాళ్ళు కూడా దేవాదుల తెచ్చిందే నేను అని మాట్లాడుతున్నారని ఏద్దేవా చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో నీటిపారుదల శాఖ మంత్రిగా దేవాదులకు రూపకల్పన చేసిందే నేను అని,ఆనాడు దేవాదుల దేవుని వల్ల కూడా కాదని పిండ ప్రధానాలు కూడా చేశారాని అన్నారు. ఇప్పుడు అదే దేవాదుల స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ వర ప్రధాయిని అయిందని తెలిపారు. గత 15ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గాన్ని, అభివృద్ధినీ ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు. పైగా అవినీతి,అక్రమాలకు అడ్డాగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని మార్చడాని ఆరోపించారు. పదవులు,పథకాలు అమ్ముకునుడు,తాగుడు, తినుడు,ఎగురుడు,దునుకుడే పనిగా మార్చుకున్నాడని ఏద్దేవా చేశారు.ఇలాంటి వాళ్ళు చేసే విమర్శలను పట్టించుకోనని అన్నారు.నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి.... నా ఎజెండా ప్రజా సమస్యలను పరిష్కరించడం మాత్రమే అని తెలిపారు. అంతే కానీ ప్రజలకు నష్టం కలిగించే పనులు ఏనాడూ చేయనని అన్నారు.నాకున్న ఏకైక సంకల్పం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలి,నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించాలి.... నా నియోజకవర్గ ప్రజల కష్ట సుఖలలో పాలుపంచుకుంటూ వారి ఋణం తిరుకోవడమే అని స్పష్టం చేశారు.బిఆర్ఎస్ నాయకులు సిగ్గులేకుండా,నియోజకవర్గంలో జరిగే అభివృద్ధిని చూసి ఓర్వలేక విష ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు.దయచేసి తప్పుడు విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లకుండా నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..